


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జనవరి 21, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగువాడిగానే పుడతా

- జ్యూరిక్‌లో తెలుగు పారిశ్రామికవేత్తల భేటీలో సీఎం
- 2047 నాటికి నం.1గా తెలుగుజాతి
- ఇంతమంది యూర్‌పలో ఉన్నారనుకోలేదు
- జైల్లో ఉన్నప్పుడే ఈ విషయం తెలుసుకున్నా
- నా కోసం 53 రోజులూ ప్రదర్శనలు చేశారు
- ఎన్నికల్లో సొంత డబ్బు ఖర్చు చేసి కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకున్నారు: బాబు

# స్వర్ణయుగం మొదలైంది

- అక్రమ వలసలకు ఇప్పటికిప్పుడు అడ్డుకట్ట
- అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తా
- అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం
- అట్టహాసంగా వేడుక.. హాజరైన ప్రముఖులు
- ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణం



వాషింగ్టన్, జనవరి 20: అమెరికాకు స్వర్ణయుగం మొదలయ్యిందని, దేశాన్ని మరోసారి గొప్పగా మారుస్తామని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తనకు ఎప్పటికీ అమెరికానే ప్రధానంగా ఉంటుందని ప్రతి పౌరుడికి హామీ ఇస్తున్నట్టు చెప్పారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. యూఎస్ క్యాపిటల్‌లో సోమవారం రాత్రి ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్.. ట్రంప్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ సైతం బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణస్వీకారం అనంతరం అధ్యక్షుడి హెూదాతో ట్రంప్ మొదటి ప్రసం గం చేశారు. దేశంలోకి అక్రమ వలస లను వెంటనే ఆపేస్తామని, దక్షిణ సరిహద్దులో ఎమర్జెన్సీని ప్రకటించి, బలగాలను పంపిస్తానని ఆయన వెల్లడించారు. మాదకద్రవ్యాల ముఠాలను ఉగ్రవాద సంస్థలుగా ప్రకటిస్తానని చెప్పారు. గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తానని, పనామా కెనాల్‌ను మళ్లీ అమెరికా స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. అమెరికాలో విస్తృతమైన వనరులు ఉన్నప్పటికీ గత కొన్ని దశాబ్దాలుగా పారిశ్రామిక రంగం క్షీణించిందని, దేశాన్ని మరోసారి తయారీ కేంద్రంగా మారుస్తానని చెప్పారు. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలనే కారణమే తనను హత్యాప్రయత్నం నుంచి రక్షించిందని పేర్కొన్నారు. ఏ అధ్యక్షుడూ ఎదుర్కోనన్ని పరీక్షలు తాను ఎదుర్కొన్నానని అన్నారు. 2025 జనవరి 20వ తేదీ అమెరికన్ పౌరులకు విమోచన దినంగా ఆయన అభివర్ణించారు.

**బైడెన్‌తో కలిసి క్యాపిటల్‌కు..**

19వ శతాబ్దం నుంచి అమెరికా అధ్యక్షుడిగా ఒకసారి గెలిచి, తర్వాత ఓడినా మళ్లీ రెండోసారి గెలిచిన మొదటి వ్యక్తి ట్రంప్. ప్రమాణస్వీకారానికి ముందు ట్రంప్ దంపతులు అధ్యక్షుడి అధికారిక నివాసమైన వైట్‌హౌజ్‌కు

మిగతా 2వ పేజీలో...



## రైతు ఆత్మహత్యలపై అధ్యయన కమిటీ

**9 మంది సీనియర్ నేతలతో ఏర్పాటు: కేటీఆర్**


**ప్రధాన ప్రతిపక్షంగా సర్కారుకు దిశానిర్దేశం చేస్తామని వెల్లడి**

హైదరాబాద్,: రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభపరిస్థితులపై అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో 9 మందితో ఏర్పాటుచేసిన ఈ కమిటీలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ ఉన్నట్లు తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు గల కారణాలను గుర్తిస్తుందని చెప్పారు. ఏడాదిలో వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేస్తుందని వివరించారు. క్షేత్రస్థాయి దుర్భర పరిస్థితులను అధ్యయనం

మిగతా 2వ పేజీలో...

## రూ.1.63 లక్షల కోట్లు ఇప్పించండి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి వినతి
- ఓఆర్ఆర్ టు ఆర్ఆర్ఆర్ రోడ్లకు రూ.45 వేల కోట్లు
- హైదరాబాద్ మెట్రో రెండోదశకు రూ.24,269 కోట్లు
- రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు నిధులివ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్, : తెలంగాణలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1.63 లక్షల కోట్ల మేర నిధులను మంజూరు చేయించడంలో సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరుగుతున్న 'రాష్ట్రాల గనులు, ఖనిజాల శాఖల మంత్రుల' మూడో జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన డిప్యూటీ సీఎం.. అక్కడే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వివిధ ప్రాజెక్టుల అంచనా వ్యయాలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. హైదరాబాద్ చుట్టూ

మిగతా 2వ పేజీలో...

## అమెరికాలో తెలుగు యువకుడి హత్య

- ఫుడ్ డెలివరీ చేసి వస్తుండగా దుండగుల కాల్పులు.. కారు, డబ్బు ఇవ్వాలంటూ ఘాతుకం
- మృతుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసి
- తండ్రి క్యాబ్ డ్రైవర్.. భూమినంతా అమ్మేసి ఇద్దరు పిల్లల్ని అమెరికాకు పంపిన వైనం





## సిగ్గుండాలె.. దుర్మార్గపు మాటలొద్దు

- మీ హయాంలో చేసింది శూన్యం
- బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్ ఫైర్

హైదరాబాద్, తెలంగాణలో అర్హత ఉన్న వారందరికీ రేషన్‌కార్డులు జారీ చేస్తామని మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. కొత్త రేషన్‌కార్డుల జారీ, పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల చేరికపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. 'దుర్మార్గపు మాటలు మాట్లాడొద్దు. పదేళ్లలో మీరు 40 వేల మందికే. కార్డులిచ్చారు. రాష్ట్రంలో

మిగతా 2వ పేజీలో...



# చారిత్రాత్మక మైన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

## డిసిసి ఉపాధ్యక్షుడు, మందు గుల బాలకృష్ణ

సంస్థాన్ నారాయణపురం, వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల ద్వారా తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా పథకాలను ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి అపోహలకు గురికాకుండా అర్హులైన పేదలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇట్టి సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకొా వాళ్లని సమావేశంలో చెప్పడం జరిగింది. ఇప్పుడు కొత్త రేషన్ కార్డులో పేర్లు రానివాళ్లు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని. ప్రభుత్వం మంత్రులు పదేపదే చెప్పుచున్నారని ముఖ్యమంత్రి గౌరవ శ్రీ వెనుముల రేవంత్ రెడ్డి గారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాలను పాటిస్తూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలు గ్రామ సభల ద్వారా ఈ నాలుగు గ్యారెంటీ పథకాలను లబ్ధి పొందాలని అధికారులకు సహకరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు .దీన్ని ప్రజలు గమనించి అర్థము చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరనైనది. సంక్షేమ పథకాల లో లబ్ధిదారుల లిస్టులో పేర్లు రానివారు ఈ నాలుగు గ్యారెంటీలకు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని ప్రజలు రైతులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని పత్రికాముఖంగా మీకు తెలియపరుస్తున్నాము. అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రభుత్వ అధికారుల దగ్గరికి వెళ్లి గ్యారెంటీ పథకాలను పొందే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జెక్కిడి బాల్రెడ్డి కిసాన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు వడ్త్యా జగ్రం పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ మాజీ సర్పంచ్ సరిపల్లి సత్యనారాయణ ఈద శంకరయ్య రేవనపల్లి బిక్షపతి వడ్త్య రాజు మహేశ్వరం విగ్నేశ్వర్ ఉప్పల రాజయ్య రాస మల్ల గాలయ్య మెంగ యాదయ్య ఎండి ముత్తుజ తదితరులు పాల్గొన్నారు.



## CMRF చెక్కుల పంపిణీ

వార్త మిర్రర్ : మన మహ్మదాపూర్ గ్రామానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి లబ్ధిధారు లకు చెక్కులపంపిణీ వారాల రాములు 60,000 రూపాయలు, పద్మ w/o బెక్కెం బాలస్వామి 10,000 రుపాయలు, చిన్నపాగా కురుమయ్య s/o బుచ్చన్న 9000 రుపాయలు వారికి వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన చెక్కులను గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు,మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ గారు కలిసి మంజూరైన చెక్కులనులబ్ధిదారులకు అందజేశారు. మంజూరు చేయించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు గౌ.శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ"శ్రీ రేవంత్ రెడ్డి గారికి, మరియు,గ్రామ నాయకులకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ గారు, మరియు మాజీ సర్పంచ్ కృష్ణయ్య సాగర్ గారు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్,రాజు, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిగ్గుండాలె..దుర్మార్గపు మాటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

90 లక్షల రేషన్ కార్డులుంటే అందులో సభ్యులు 2.81 కోట్లమంది ఉన్నారు. కొత్తగా రేషన్ కార్డుల జారీ, పాత కార్డుల్లో సభ్యుల చేరికతో రాష్ట్రంలో 40లక్షల మందికి మేలు జరుగుతుందని భావిస్తున్నాం. దీనివల్ల ఏటా రూ.11వేల కోట్ల భారం పడే అవకాశం ఉన్నా ఈ నిర్ణయం తీసుకున్నాం" అని ప్రకటించారు. సచివాలయంలో మంత్రి పొన్నంతో కలిసి ఆయన చిట్‌చాట్‌గా మాట్లాడారు. 26వ తేదీన రేషన్ కార్డుల జారీ ఉంటుందని, అర్హులందరికీ కార్డులు ఇచ్చే దాకా



నిరంతరంగా ఇది కొనసాగుతుందని పేర్కొన్నారు. దేశంలో ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందని ఉత్తమ్ చెప్పారు. సమాజానికి, రాష్ట్రానికి మంచి జరిగే కార్యక్రమం చేపడితే పిచ్చి పిచ్చి విమర్శలేంటని, అసలు మీకు సిగ్గుందా అని ఉత్తమ్ మండిపడ్డారు. రేషన్ కార్డుల వివరాల పరిశీలనకు సామాజిక ఆర్థిక సర్వే ఆధారంగా వివరాలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కొత్తగా ప్రజాపాలన సేవా కేంద్రాల్లో, గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులందరికీ రేషన్‌కార్డులు జారీ చేస్తామన్నారు. కాగా, కృష్ణా జలాలను రాష్ట్రాల వారీగా పంచాలని తీర్పు వస్తే... అందులో కూడా వారి పాత్ర ఉందని ప్రచారం చేసుకుంటున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల కృష్ణా జలాలు బచావత్ ట్రైబ్యునల్ కేటాయిస్తే... రాష్ట్ర అవతరణ అనంతరం 2015లో తమకు 299 టీఎంసీలు చాలని అంగీకారం తెలుపుతూ కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలు చేయలేదా...? అని ప్రశ్నించారు.

# స్వర్ణయుగం మొదలైంది

(మొదటి పేజీ తరువాయి)


వెళ్లారు. జో బైడెన్ దంపతులు వీరికి స్వాగతం పలికి, అభినందనలు తెలిపారు. తేనీటి విందు తర్వాత అంతా కలిసి క్యాపిటల్‌కు బయలుదేరారు. యూఎస్ క్యాపిటల్ లోపల జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ అధ్యక్షులు జో బైడెన్, బిల్ క్లింటన్, జార్జ్ బుష్, బరాక్ ఒబామా, మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ హాజరయ్యారు. ట్రంప్ కుటుంబసభ్యులు, ట్రంప్ కీలక మద్దతుదారులు, వ్యాపార, టెక్ ప్రముఖులు ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకెర్‌బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్, టిక్‌టాక్ అధినేత షౌ చూ, వివిధ దేశాల ప్రతినిధులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డొనాల్డ్ ట్రంప్‌నకు శుభాకాంక్షలు తెలుపుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేఖ రాశారు. ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారత్ తరపున హాజరైన ఎస్ జైశంకర్ ఈ లేఖను ట్రంప్‌నకు అందించారు. సాధారణంగా అధ్యక్షుడి ప్రమాణస్వీకారం యూఎస్ క్యాపిటల్‌లోని వెస్ట్ లాన్‌లో జరగాలి. ఇక్కడ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు కూడా జరిగాయి. 2.20 లక్షల టికెట్లను సైతం ప్రజలకు పంపిణీ చేశారు. అయితే, భారీగా మంచు కురుస్తున్నందున వేదికను క్యాపిటల్ లోపలి రొటుండాకు మార్చారు. దీంతో ట్రంప్ ప్రమాణస్వీకారానికి దాదాపు 600 మంది మాత్రమే హాజరయ్యారు. గత 40 ఏండ్లలో ఇలా క్యాపిటల్ లోపల అధ్యక్షుడు ప్రమాణస్వీకారం చేయడం ఇదే మొదటిసారి. ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. వాషింగ్టన్‌లో ఏకంగా 25 వేల భద్రతా సిబ్బందిని మోహరించారు. భద్రతా చర్యల్లో భాగంగా 48.2 కిలోమీటర్ల ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. పోటోమాక్ నదిలో 25 కోస్ట్‌గార్డ్ ఓడలతో పెట్రోలింగ్ నిర్వహించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్



తెలుగింటి అల్లుడు కావడం విశేషం. ఆయన భార్య ఉషా చిలుకూరి వాన్స్ తెలుగువారు. ఆమె తల్లిదండ్రులు క్రిష్, లక్ష్మి చిలుకూరి ఆంధ్రప్రదేశ్ నుంచి అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు. అమెరికాలోని శాన్‌డియాగోలో ఉష జన్మించారు. యేల్ లా స్కూల్ నుంచి లా డిగ్రీ పూర్తి చేశారు. లా చదివే రోజుల్లోనే జేడీ వాన్స్‌తో ఆమెకు ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. 2014లో హిందూ, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం కెంటకీలో వీరి వివాహం జరిగింది.

# అమిత్ షాపై ఆరోపణల కేసులో రాహుల్‌కు ఊరట

న్యూఢిల్లీ, జనవరి 20: కాంగ్రెస్ నేత రాహుల్ గాం?ధీకి సోమవారం సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయనపై ఝూర?ండ్ కోర్టులో నమోదైన పరువు నష్టం దావాపై విచారణ కొనసాగకుండా స్టే విధించింది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా చాయిబాసాలో రాహుల్ ప్రసంగిస్తూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను హంతకుడని విమర్శించారన్న ఆరోపణలు



వచ్చాయి. దీనిపై నవీన్ ఝూ అనే బీజేపీ కార్యకర్త రాంచీ మేజిస్ట్రేటు కోర్టులో పరువు నష్టం దావా వేశారు. విచారణ నిమిత్తం హాజరు కావాలని ఆ కోర్టు ఆదేశించింది. దీనిపై రాహుల్ ఝూర?ండ్ హైకోర్టును ఆశ్రయించగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ ఉత్తర్వులు ఇచ్చింది. కేసును కొట్టివేయడానికి మాత్రం నిరాకరించింది. మళ్లీ సుప్రీంకోర్టులో అప్పీలు చేయగా మొత్తం విచారణపై స్టే విధించింది.



# కేసుల పరిష్కారంలో తెలంగాణ హైకోర్టు ముందంజ

## అనవసర వాయిదాలకు ముగింపు పలికాం.. వీడ్కోలు సమావేశంలో సీజే అలోక్ అరాధే

హైదరాబాద్, జనవరి 20 : గొప్ప సాంస్కృతిక, వారసత్వ సంపద కలిగిన తెలంగాణ రాష్ట్రం.. న్యాయపరమైన సంప్రదాయాలను పాటించడంలో సైతం ప్రత్యేక స్థానంలో నిలుస్తోందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీపై వెళ్తున్న ఆయనను సోమవారం జడ్జీలు, న్యాయవాదులు ఘనంగా సన్మానించి వీడ్కో లు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు న్యాయమూర్తులందరి సమష్టి కృషితో పెండింగ్ కేసులతో పాటు, తాజా కేసుల పరిష్కారానికి కృషి చేసినట్టు తెలిపారు. ఈ విషయంలో ముందంజలో ఉన్నామని అన్నారు. ఎన్‌స్టెప వ్యవస్థ ద్వారా డిజిటల్‌గా వారంట్లు, సమన్లు అందజేస్తున్న రెండో ఉన్న త న్యాయస్థానంగా తెలంగాణ హైకోర్టు నిలిచిందని తెలిపారు. అనవసరంగా వాయిదాలు ఇచ్చే సంప్రదాయానికి ముగింపు పలికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంపొందించడానికి ప్రయత్నం చేశామని చెప్పారు. ఈ క్రమంలో న్యాయవాదులు ఇబ్బందికి గురైఉంటే క్షమించాలని కోరారు. ఎక్కువశాతం మహిళా న్యాయమూర్తులు కలిగి, దేశంలోనే సరికొత్త హైకోర్టుల్లో ఒకటైన తెలంగాణ హైకోర్టుకు నేతృత్వం వహించడం తనకు గర్వకారణమన్నారు. సమావేశంలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. జస్టిస్ అరాధేను హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు సన్మానించారు.

# దమ్ముంటే 5 ఏళ్ల జగన్ పాలనపై విచారణ జరిపించండి

### అమిత్ షా వ్యాఖ్యలకు ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుంది

### జగన్ పాలన విపత్తు అయితే ఐదేళ్లూ ఎందుకు ఉపేక్షించారు?

### పోలవరం రివర్స్ టెండరింగ్‌పై ఏనాడైనా మాట్లాడారా?

### ఉక్కుకు ఆర్థిక ప్యాకేజీ ఉద్ధరణ కాదు: షర్మిల

అమరావతి 'దమ్ముంటే గత ఐదేళ్ల వైసీపీ పాలనపై వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలి' అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను పీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. 'వైసీపీ పాలన ఓ విపత్తు' అంటూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై మండిపడుతూ షర్మిల ఎక్స్‌లో స్పందించారు. "అమిత్ షా వ్యాఖ్యలు చూస్తుంటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుంది. ఐదేళ్లలో విధ్వంసం జరుగుతుంటే... ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? ఆ ఐదేళ్లూ కేంద్రంలో ఉన్నది మీరే కదా? రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులు ఆపితే అడిగారా? రాజధాని లేని రాష్ట్రంగా ఐదేళ్లు పాలన చేస్తుంటే కేంద్రానికి కనిపించలేదా? రూ.10 లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్లు అనిపించలేదా? సొంత బాబాయి హత్య కేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే కేంద్ర హెూంమంత్రిగా మౌనంగా ఎందుకు ఉన్నారు? భరీ స్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయటపెట్టారా? ఐదేళ్లపాటు జగన్ మీకు దత్తపుత్రుడు. ఆడించినట్లు ఆడే తోలు బొమ్మ. పార్లమెంటులో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంపు. రాష్ట్రంలో సహజ వనరులను 'మోదానీ'కి దొచిపెట్టే ఏజెంట్. మీ ఇష్టారాజ్యంగా ఐదేళ్లు వాడుకొని, రాష్ట్ర సంపదను దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని మొసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసానికి కర్త జగన్ అయితే... కర్మ, క్రియ బీజేపీ ప్రభుత్వమే. విభజన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి అండగా ఉంటాం, రూ.3 లక్షల కోట్లు ఇస్తాం, పూర్వ వైభవం తెస్తామనే మీ మాటలు మరో మోసానికి నిదర్శనం. రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీ ఇచ్చినంత మాత్రాన విశాఖ ఉక్కును ఉద్ధరించినట్లు కాదు. విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేసి, సొంత గనులు కేటాయించడమే అసలైన పరిష్కారం' అని షర్మిల వ్యాఖ్యానించారు.



# శాసన సభల పని దినాలు పెరగాలి



అమరావతి, శాసన వ్యవస్థలోని ఆర్థిక, పాలనా వ్యవహారాల్లో కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం చేసుకోవడం రాజ్యాంగ మౌళిక సూత్రాన్ని ఉల్లంఘించడమేనని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. 'రాజ్యాంగ విలువలను సుసంపన్నం చేయడంలో చట్టసభల పాత్ర' అనే అంశంపై పట్నాలో జరిగిన 85వ అఖిల భారత సభాపతుల మహాసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రసంగించారు. దీనిపై సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శాసనసభ పని దినాలు తగ్గితే ప్రజాస్వామ్యం బలహీనమవుతుందని, ఏడాదిలో కనీసం 75 రోజులు సమావేశాలు జరుపుకోవాలన్నారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగాన్ని సవరణ చేయాలన్నారు. చట్టసభలకు కొత్తగా ఎన్నికైన వారికి అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యం

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



చింతపల్లి జనవరి 20 వార్త మిర్రర్ : చింతపల్లి మండల పరిధిలోని మాల్ గోడకొండ్ల విటి నగర్ గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధియే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్డు & బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని, అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం మదనపురం గ్రామ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,పాలక వర్గ చైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీలు భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజి జడ్పీటీసీలు హరి నాయక్, జంగడి నర్సింహా,మాస మంజుల భాస్కర్,వైస్ ఎంపీపీ యాది గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య,మండల నాయకులు దోతి రెడ్డి,నర్సి రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,కొండల్ యాదవ్,మాజి సర్పంచులు ముచ్చర్ల యాదగిరి,రవీందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ వెంకట్ నర్సింహా రెడ్డి,ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘం అధ్యక్షులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సినీ స్వరాభిషేకం

## నటీనటులను స్మరించుకుంటూ వారి సినిమాలలో పాటలు పాడడం అభినందనీయం: ఆలయ కమిటీ నిర్వాహకులు





మిర్యాలగూడ , జనవరి 20:-(వార్తమిర్రర్) : ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్ బాబులను స్మరించుకుంటూ దాదాపుగా 10గంటలు పాటలు పాడటం చాలా గొప్ప విషయమని ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, రంగయ్య అన్నారు. రాజేందర్, అడ్వకేట్ రఘురామరావు మాట్లాడుతూ మిర్యాలగూడ కళావేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ వివిధ జిల్లాల నుండి వచ్చిన గాయనీ గాయకులు చాలా అద్భుతంగా పాటలు పాడారని టీవీలలో వస్తున్న స్వరాభిషేకానికి ఏమాత్రం తీసిపోదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆశించారు. కార్యక్రమ అనంతరం మిర్యాలగూడ కళావేదిక వారు గాయనీ గాయకులను శాలువా, మెమంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మిర్యాలగూడలో ఇప్పటివరకు 7 స్వరాభిషేకాలు నిర్వహించామని వెన్నంటి ప్రోత్సహిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏలె సత్యనారాయణ, ఎం సత్యనారాయణచారి, శ్రీనివాసచారి, మురళీధర్ కందుకూరి సుదర్శన్, గాయని గాయకులు తడకమళ్ల ఎర్రాంరంగారావు ప్రతాప్ సత్యనారాయణ, ఎల్లయ్య, నాగరాజు, గాని శ్రీనివాస్ దుర్గా సౌజన్య పద్మశ్రీ, సుజాత శోభారాణి చందన, మౌనిక, సరస్వతి, నాగమణి, మైథిలి, విజయ ట్రాక్ సత్య పైల, అండాలు, రవి, హఫీజు ద్దీన్,రమణ, అహరోన్, మోహన్ రావు, రమేష్ శర్మ, రచయిత చింతామధు రాజరత్నం పాల్గొన్నారు

# ఘనంగా కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ వర్ధంతి వేడుకలు

## కామ్రేడ్ శేఖరన్న పోరాట స్ఫూర్తితో నూతన జాతీయ విధానం కి వ్యతిరేకంగా పోరాడుదాం





దేవరకొండ జనవరి 20 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. సోమవారం నాడు అమరజీవి కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ 23వ వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్తూపం వద్ద ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి లిఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ అన్న స్మారక స్థూపానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ అని విద్యార్థుల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజిలేని అలుపెరుగని పోరాటం నిర్వహించిన వీరుడు కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ అన్నారు. దేవరకొండ ప్రాంతంలో విద్యార్థుల తలలో నాలుక లాగా నిరంతరం సమస్య ఎక్కడ ఉంటే బొడ్డుపల్లి శేఖర్ అక్కడ ఉండి పరిస్కారం అయ్యే వరకు రాజిలేని పోరాటం నిర్వహించాడని వారు కొనియాడారు. డిగ్రీ కళాశాలలో, ఇంటర్ కళాశాలలో అదనపు తరగతి గదుల కోసం, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ కోసం ,ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు సరైన భవనాలు లేక అరకొర వసతుల తోటి ఇబ్బందులు పడతా ఉంటే సొంత భవనాలు నిర్మించాలని,పురుగుల అన్నం తినలేక అర్ధాకలితో అలమటిస్తున్న విద్యార్థుల కడుపునిండా నాణ్యమైన భోజనం పెట్టాలని,మెస్ ఛార్జీలు,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, రైతులు,కార్మికులు సమస్యలను పరిష్కరించాలని అనేక సమస్యల మీద పోరాట నిర్వహించిన చరిత్ర కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ది అని,ఓర్వలేని మతోన్మాద గుండాలు హత్యను చేయడం ద్వారా ఉద్యమాలను ఆపాలని చూశారని కానీ శేఖర్ మరణం తర్వాత ప్రతి విద్యార్థుల గుండెల్లో నిలిచిపోయాడని, ఒక వీరుని బలిదానం వేల గొంతుల విప్లవ నినాదంగా మారుతుందని శేఖర్ మరణం ఎప్పటికీ వృధా కాదని ఆయన ఆశయ సాధన కోసం ఏఐఎస్ఎఫ్ సంఘం పునరంకితమై మరిన్ని పోరాటాలు,మరింత ఉత్తేజంగా విద్యార్థుల కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి పల్లా రంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషోద్దీన్,డివిజన్ కోశాధికారి వట్టేపు శివకుమార్,గర్ల్స్ కన్వీనర్ నూనె జ్యోతి,కో కన్వీనర్స్ ఎన్ స్వాతి, ఎన్ వీణ,మండల కార్యదర్శి పల్లె దినేష్, పట్టణ కార్యదర్శి నాయక్ సిద్దార్థ్, డిండి అధ్యక్షులు కాంపల్లి భాను,నాయకులు జక్కుల హరీష్,చరణ్, ప్రభావతి,మధు,నవీన్, అఖిల,అనూష, పూజ, అంజలి, మాధవి, లక్ష్మీ, కొండల్, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలుగు యువకుడి హత్య



నల్లగొండ, అమెరికాలో ఉన్నత చదువు పూర్తిచేసుకున్న కుమారుడు, త్వరలో మంచి కొలువు సాధించి, కుటుంబానికి వెన్నుదన్నుగా ఉంటాడని ఆశించిన ఆ తల్లిదండ్రులకు దిగ్భ్రాంతికరమైన వార్త చెవినపడింది! తమ కుమారుడు ఇక లేడని.. దేశం కాని దేశంలో దుండగుడి కాల్పులకు ప్రాణాలొదిలాడని తెలియడంతో కంటికిమంటికీ ధారగా రోదిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన చంద్రమౌళి కుటుంబం నల్లగొండ తిరుమలనగర్ కాలనీలో స్థిరపడింది. ఐదేళ్ల క్రితం చంద్రమౌళి, జీవనోపాధి కోసంతన కుటుంబంతో కలిసి హైదరాబాద్ వచ్చి క్యాబ్ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. ఆయనకు రవితేజతో పాటు కూతురు ఉంది. రవితేజ(27) హైదరాబాద్లో బీటెక్ చేశాడు. తనకున్న భూమినంతా విక్రయించి కుమారుడిని 2022లో కుమార్తెను 2023లో ఎంఎస్ చదివేందుకు అమెరికా పంపాడు. రవితేజ అక్కడ మాస్టర్స్ పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. తాత్కాలికంగా ఓ చైనీస్ రెస్టారెంట్లో ఫుడ్ డెలివరీ బాయ్గా పనిచేస్తున్నాడు. భారత కాలమాన ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 5:30 గంటలకు ఫుడ్ డెలివరీ చేసేందుకు కారులో ఓ కస్టమర్ ఇంటికి వెళ్లాడు. ఇద్దరు దుండగులు రవితేజపై కాల్పులు జరిపి, ఆయన కారును అపహరించుకుపోయారు. ఇక్కడ తెల్లవారుజామునే లేచి ఉదయం నడకలో ఉన్న రవితేజ తండ్రి చంద్రమౌళికి అమెరికాలోని సమీపబంధువు నుంచి ఫోనొచ్చింది. అమెరికాలో దుండగుల కాల్పులకు రవితేజ చేతులకు బుల్లెట్ గాయాలయ్యాయని, ఏ ప్రమాదం లేదని చెప్పాడు. అయితే, కొద్దిసేపటికే జరిగిన ఘోరం ఆయనకు తెలిసిపోయింది. 'ఎన్నో కలలతో అమెరికా వెళ్లిన మా కుమారుడు, విగతజీవిగా వస్తాడని అనుకోలేదు. ఈ విషాదాన్ని మా గుండెలు తట్టుకుంటాయా? మాకు ఇక దిక్కెవరు?' అంటూ సువర్ణ-చంద్రమౌళి దంపతులు రోదించారు.

## ప్రజలందరూ గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 20 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు ప్రత్యేక పథకాలను ప్రవేశ పెడుతున్న విషయం మీకు అందరికీ తెలిసిందే. జనవరి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడును పైన ఏ ఏ తేదీలలో ఏ గ్రామాలలో గ్రామసభ నిర్వహించబడునో తెలియ పరచబడింది.ఆయా తేదీలలో జరిగే గ్రామసభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు.. అర్హులందరికీ రేషన్ కార్డులు సంబంధించి.వివరాలు గ్రామ సభ ముందు ఉంచబడతాయి..అంతేకాకుండా ఎవరైనా ఏ పథకం కోసమైనా లబ్ధి చేకూరడం కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తే.వారు గ్రామసభ లోనే ప్రత్యేకంగా ఏర్పరిచిన కౌంటర్లలో వారి దరఖాస్తులు ఇచ్చి రసీదు పొందవచ్చు.ఎంపీడీవో పత్రిక ప్రకటన తెలిపారు...



## ఏసీపీ కి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 20 : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోరుకునే వారిని రాష్ట్రం నుండి బహిష్కరించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ని కొట్టి చంపుతానాన్ని హత్య చేయడానికి బహిరంగంగా ప్రకటనలు చేస్తూ బెదిరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుపుల రామ్మూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఏసీపీ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు చీమకండ్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, మండల కోశాధికారి బొడ్డు గణేష్, మండల కార్యదర్శి గుడ్డేటి ప్రవీణ్,మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్ర శంకర్, ఊదరి భాస్కర్ ఉదరి రమేష్, బర్రె సుధాకర్, కట్టెల లింగస్వామి, బోయ సృజన్, తదితరులు పాల్గొన్నారు..



## ప్రభుత్వ నాలుగు పథకాలను అర్హులైన వారికి అందేలా గ్రామ సభలకు ఏర్పాట్లు పూర్తి

మిర్యాలగూడ జనవరి 20:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేదలకు ప్రభుత్వ 4 పథకాలు అందించేలా గ్రామసభలు పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మిర్యాలగూడ నియోజకవర్గం తహసీల్దార్లు తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ తహసీల్దార్లు మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల అమలు చేసేందుకు ఈ నెల 25 వరకు అర్హులైన ప్రతీ పేదవాడినీ గుర్తించేందుకు గ్రామ సభలు విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసమే 75,300 దరఖాస్తులు రాగా విచారణ పూర్తి చేశారని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డుల కోసం 10,600 దరఖాస్తులు రాగా పూర్తి చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం దంఖాస్తు చేసుకున్న వారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉండి 20 పనిదినాలు పని చేసిన వారే అర్హులన్నారు. మండలంలో గ్రామాలవారిగా మున్సిపాలిటీలో వార్డువారిగా సభలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ ఒక టీం 4 గ్రామాలు, మున్సిపాలిటీలో ఒకటేం 4 వార్డులలో సభలు నిర్వహిస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడు లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమావేశంలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి మండలాల తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్, సురేష్, పుష్పలత, శ్రీనివాస్, ఎం.శేషగిరిశర్మ, శ్రీనివాస్ మూర్తి, మోహ్సిన్, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, ఎంపిఓ ఎం.రమేష్, పిఆర్ ఎఇ రాందాసు, ఆర్ఐలు టీ.రామకృష్ణ, సత్యనారాయణ, శ్యాంలు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న సౌదీ ప్రవాసియులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 20 : ఉన్న ఊళ్లో కుటుంబ పోషణ భారమై, ఉపాధి కోసం సౌదీ వెళ్లిన ఓ గల్ఫ్ కార్మికుని కుటుంబ దీన గాథ ఇది... జగిత్యాల పట్టణం 29వ వార్డుకు చెందిన కుక్కల చిన్న భీమయ్య ఉపాధి నిమిత్తం సౌదీ వెళ్ళాడు. కాగా వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలోని దమ్మామ్ లో అక్రమ నివాసిగా ఉండి పోయాడు. అతని కుమారుడు సునీల్ బోన్మారో (ఎముకల్లో మూలుగు లోపం) వ్యాధితో బాధ పడుతూ ఆసుపత్రి పాలయ్యాడు. పరీక్షించిన డాక్టర్లు దీనికి పరిష్కారం బోన్మారో మార్పిడి మాత్రమేనని సూచించారు. దీంతో సౌదీలో చిక్కుకున్న చిన్న భీమయ్య ను భారత్ కు పంపడానికి సౌదీలో ఉన్న సాట మరియు జీ.డబ్ల్యూ.సి సభ్యులు, తోటి తెలంగాణ ప్రవాసియులు స్థానిక అధికారులతో పాటూ రియాద్ లో ఉన్న ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేసి భూమయ్యను దమ్మా%శీ% విమానాశ్రయం నుండి భారత్ కు పంపించడం జరిగింది. రామకృష్ణ భూమయ్య కు టికెట్ సహాయం చేశారు. ఈ సందర్భంగా సహాయం చేసిన సాట మరియు జీ.డబ్ల్యూ.సి సబ్యూలకు, ప్రవాసియులు రామకృష్ణ, కచ్చు కాయల మోహన్, మమ్మద్ ఫరూక్, రాజేందర్, లక్ష్మీనారాయణ, పెప్సీ రాజు, చెన్నం శెట్టి శ్రీనివాస్, అబుబ్, గంగాధర్ గార్లకు ధన్యవాదములు తెలిపారు.

# అహల్యా భాయి హోల్కర్ అబల కాదు సబల అని నిరూపించిన వీరవనిత

## అహల్యా బాయ్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్)జనవరి 20 : అహల్యా భాయి హోల్కర్ అబల కాదు సబల అని నిరూపించిన వీరవనిత అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కార్య వాహ్ గోల్కొండ నాగరాజు అన్నారు. అహల్యా భాయి హోల్కర్ 300,వ జయంతి సందర్భంగా రాయికల్ ఛత్రపతి శివాజీ సాయం శాఖ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉత్సవాల సందర్భంగా ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహల్యా భాయి హోల్కర్ రాజమాత, మహారాష్ట్ర లో హోల్కర్ రాజవంశం లో జన్మించిన వీరనారి అని అన్నారు. 12,వ ఏటనే వివాహం అయిందని, బాల్యంలోనే యుద్ధ విద్యలు, గుర్రం స్వారీ నేర్చుకున్నది, వివేకానంద లాంటి ఏకసంతాగ్రాహి అని అన్నారు. కుబేర్ యుద్ధం లో భర్త వీరమరణం పొందడంతో అనాటి సతీసహగమనం అనాచారం కారణంగా ఆమే కూడా నేతితో దహనం కావడానికి సిద్ధమైతే కొడుకును కోల్పోయి బాధపడుతున్న నేను కొడుకు, బిడ్డ లాంటి నీవు కూడా సతీసహగమనం అయితే నేను బ్రతికెందుకని వారిస్తూ కొడుకు లేని లోటు తీర్చాని, సతీసహగమనం అనాచారమని తెలపడంతో బ్రతికిన అహల్యా సనాతన ధర్మ పరిరక్షణకు త్రికరణ శుద్ధిగా పని చేసి పోరాటం చేసినదని, మామ అకాల మరణం, స్వంత బిడ్డ కులాంతర వివాహం, కొడుకు చనిపోవడంతో ఇవన్ని ఆమే బాధను దిగమింగుతున్న నేపథ్యంలో రాఘోభా రాజు ఈమే సామ్రాజ్యం పైకి దాడికి వస్తానని పేర్కొనడంతో 80 మంది సుశిక్షితులైన మహిళా సైన్యం, 80 వేల మంది ఇతర సైన్యం తో పటిష్ఠంగా, అత్యంత శక్తివంతంగా వున్నామని, నాపై దాడికి ముందు మా 80 మంది మహిళా సైన్యం పై గెలిస్తే నాపై గెలిచినట్లేనని సవాల్ విసరడం తో భయపడిపోయిన రాఘోభ రాజు చుట్టూ ప్రక్కన గల రాజ్యాల రాజులను ఈమే గూర్చి తెలుసుకొని భయపడిపోయి ఈమేకు దాసుడిగా, ప్రేమ భక్తుడిగా అయిపోయాడని ఈమే పరాక్రమం అటువంటిదని అన్నారు. ఈమే ఆమే పరిపాలిస్తున్న మహారాష్ట్ర లోనే కాకుండా దేశవ్యాప్తంగా, కాశీలో బద్రినాథ్, కేదార్నాథ్ లో 157 స్థలాల్లో ధర్మశాలలు నిర్మించినదని, కాశీ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేసినదని, ఆ సమయంలో మహా కుంభ మేళాకు ఎన్నో ఏర్పాట్లు చేసిందని అన్నారు. బావులు త్రవ్వించినది, భూగర్భ జలాలు పెంపొందించడానికై చెట్లు నాటించినదని, ఆమే హిందూ సంఘటన కార్యం చేసినదని, సనాతన ధర్మ పరిరక్షణకు ఎనలేని కృషి చేసిందని, ఆమే ఆరాధ్య దైవం అయిన పరమశివుడి పూజించి స్వంత వారు, పరాయి వారు, దగ్గరి వారు, దూరపు వారినే బేధ భావాలు లేకుండా సమస్యలు పరిష్కరించిన మహనీయురాలని అన్నారు. మాల్వా ప్రాంతంలో నేటికి ఆమేను ఆధరణీయురాలు గా, దైవమే ఆమే రూపంలో వచ్చిందని భావిస్తూ ఆరాదిస్తున్నారని సనాతన ధర్మంలో మహిళలకు మహోన్నతమై స్థానం ఉన్నదని తన జీవితాన్ని ధర్మ పరిరక్షణే త్యాగం చేసిన గొప్ప ధీరురాలని అన్నారు. ఇంత గొప్ప చరిత్ర కలిగి అహల్యా భాయి హోల్కర్, ఎందరో హిందూ వీరుల, వీర వనితల నిజమైన చరిత్రను ఉద్దేశ్యపూర్వకంగానే బయటకు తెలియకుండా చేశారని కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా వుండి సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీ హిందువు త్రికరణ శుద్ధిగా పని చేస్తేనే స్వీయ రక్షణ తద్వారా ధర్మ రక్షణ సాధ్యమవుతుందని అన్నారు. సంఘం నిత్య శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. అనంతరం అహల్యా బాయ్ హోల్కర్ దేశ మహనీయుల చిత్ర పటం గల 2025 క్యాలెండర్ ను జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ జితేందర్ రెడ్డి, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కుర్మ మల్లారెడ్డి, జిల్లా గ్రామ వికాస్ ప్రముఖ్ తోపారపు రవీందర్, ఖండ సామాజిక సమరసత ప్రముఖ్ ఎద్దండి రాజు, ఖండ సంపర్క్ ప్రముఖ్ పందిరి లక్ష్మీ నర్సయ్య, సామల్ల సతీష్, చెంగలి మహేష్, పురె శ్రీనివాస్, అశోక్, శ్రీ గద్దె సుమన్, ప్రభాకర్, కాలగిరి మధూకర్ రెడ్డి, పరమేశ్వర్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మాజీ ఎంపీటీసీ బసగళ్ల రాములు గౌడ్ ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి ,జనవరి: 20 : ( వార్త మిర్రర్) : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బసగళ్ల రాములు గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రమోద్ కుమార్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాలభైరవుడి దగ్గర దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులకు రాములు గౌడ్, అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు రాములు గౌడ్ ను శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మండల పార్టీ అధ్యక్షుడు లీలావతి బయానంద్, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, యూత్ లీడర్ ప్రవీణ్ కుమార్, ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్ పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలి : సర్వేల పేరుతో కాలయాపన చేయటం తగదు

మిర్యాలగూడ, జనవరి 20:- వార్త మిర్రర్) : సర్వేల పేరుతో సంక్షేమ పథకాల అమలు కాలయాపన చేయడం తగదని ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనే కుమారస్వామి అన్నారు. సోమవారం వస్కుల చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఎంసిపిఐయు జిల్లా కమిటీ సమావేశంలో కుమార స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలు జరపకుండా కాలయాపన చేస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12,000 రూపాయలు రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని వాటిని అమలు చేయకుండా సర్వేల పేరుతో కాలయాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతి వృత్తిదారులకు పింఛన్ వెంటనే పెంచాలన్నారు. పేదల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టాలు కల్పించాలన్నారు ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఫిబ్రవరి 8 9న మిర్యాలగూడ పట్టణంలో జరిగే ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఎంసిపిఐయు రాష్ట్ర




కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి కాశి, ఎంసిపిఐయూ జిల్లా నాయకులు మోహన్, జ్యోతి భరత్ కిరణ్ రవి మల్లేష్ వినయ్ రమణ మల్లయ్య పాల్గొన్నారు.



## రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేదకు ప్రభుత్వ నాలుగు పథకాలు అందేలా గ్రామసభలు నిర్వహించాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ జనవరి 20:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేదలకు ప్రభుత్వ 4 పథకాలు అందించేలా గ్రామసభలు నిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల అమలు చేసేందుకు ఈ నెల 25 వరకు అర్హులైన ప్రతీ పేదవాడినీ గుర్తించేందుకు గ్రామ సభలు విజయవంతం చేయాలని సూచించారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేదవాడు లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సమావేశంలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, మాఢ్గులపల్లి, అడవిదేవులపల్లి మండలాల తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్, సురేష్, పుష్పలత, శ్రీనివాస్, ఎం.శేషగిరిశర్మ, శ్రీనివాస్ మూర్తి, మోహిసిన్, ఎంపిఓ ఎం.రమేష్ లు పాల్గొన్నారు.



## అక్షర విజయాల సారథి మన సాక్షి దినపత్రిక

### ::: శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి

శంకర్‌పల్లి: జనవరి 20: (వార్త మిర్రర్): సమాజంలోని అక్రమాలపై అక్షరాలను సంధిస్తూ విజయాల వెలుగు అందిస్తున్న మన సాక్షి దినపత్రిక మరింత దూసుకపోవాలని శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మన సాక్షి 2025 నూతన సంవ త్సర క్యాలెండర్ ను స్థానిక జర్నలిస్టు గండేటి రాజేష్ గౌడ్ సమక్షంలో నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికల విలువలు పాటిస్తూ సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు వివరిస్తూ సారథిగా నిలుస్తోందన్నారు. మాజీ ఎంపీపీ జర్నలిస్టు రాజేష్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బసగళ్ల రాములు గౌడ్, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మండల పార్టీ అధ్యక్షుడు లీలావతి బయానంద్, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, యూత్ లీడర్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.



## రైతులు పశుగణాన సమగ్ర సమాచారాన్ని అందించాలి

మిర్యాలగూడ జనవరి 20:- (వార్త మిర్రర్) : అఖిల భారత పశుగణన మిర్యాలగూడ మండలంలో ప్రారంభమైనదని మిర్యాలగూడ మండలం ఆలగడప పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి సోమవారం తెలిపారు.రైతు సోదరలందరూ ఇంటికి వచ్చే విషయసేకరణ దారులకు పశువుల యొక్క సమగ్ర సమాచారాన్ని అందించగలరని కోరారు. ప్రతి ఇంటి వద్దనున్న గేదెలు, ఆవులు, ఎడ్లు, గొరెలు, మేకలు, కోళ్ళు, కుక్కలు, పందులు మొదలగు సమాచారం కోసం సిబ్బందీ మీ వద్దకు వచ్చినపుడు అందించగలరని కోరారు.తద్యారా పశువుల పథకాలు రూపకల్పనకు, వనరుల కేటాయింపుకు, ఖచ్చితమైన డేటా మెరుగైన వ్యాధి నిర్మూలణకు తోడ్పడుతుందన్నారు.ప్రస్తుతం మన మండలంలో ఆలగడప, తడకమళ్ల, యాగీర్‌పల్లి, ఊట్లపల్లి, ఏదులగూడెం, తుంగఫడ్, నందిఫడ్ నందు పశుగణన జరుగుతూందని రైతులు సహకరించాలని కోరారు.



## యాదవుల ఐక్యతకు కలిసి కట్టుగా కృషి చేద్దాం యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 20 : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా యాదవుల ఐక్యతకు యాదవులందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. సోమవారం రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో యాదవ సంఘ సమావేశం నిర్వహించి యాదవుల ఐక్యత, సభ్యత్వాల నమోదు ద్వార సంఘ బలోపేతం, సమస్యల పరిస్కారం తదితర విషయలు చర్చించి అనంతరం కిష్టంపేట గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం సభ్యత్వం తీసుకోగ సభ్యత్వ రసీదులను అందించిన దానవేణి మల్లేష్ యాదవ్. సంఘ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్..ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, యాదవ నేని రాజలింగం యాదవ్, మ్యాకల మహేష్ యాదవ్, దానవేణి మల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, నాగేల్లి మల్లయ్య యాదవ్, నాగుల గంగాధర్ యాదవ్, బొచ్చు లక్ష్మి యాదవ్, రాజు యాదవ్, నాగేల్లి స్వప్న యాదవ్, మల్లేష్ యాదవ్, తాలూకా రాజేష్ యాదవ్, ఈ.పరశురాం యాదవ్, వెంకటేష్ యాదవ్, ఓ. మ.పరశురాం యాదవ్, మహేష్ యాదవ్, మొసలి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలి

### ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు.. కళ్యాణ్ నాయక్

కల్వకుర్తి ఊర్కొండ వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ఊర్కొండ మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ రావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఊర్కొండ మండలంలోని గుండ్ల గుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డె తండాకు చెందిన గిరిజనుల భూములను కొంతమంది అక్రమార్కులు అక్రమంగా భూమిపై కోర్టులో కేసు ఉన్న స్లాట్ బుక్ చేయడం పై ఆయన తీవ్ర స్థాయిలో ఎమ్మార్వో పై మండిపడడం జరిగింది.ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్,జిల్లా స్పోక్ పర్సనబాలా వర్ధన్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి,మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, వేణునాయక్, దివాకర్ గౌడ్,మిడ్జిల్ మండల అధ్యక్షులు నరేష్ నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శేఖర్ రెడ్డి,ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ నాయక్,ఊరుకొండ బూత్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, పూర్ణదీప్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు చేరాలి : సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి

సంస్థాన్ నారాయణపురం,జనవరి20:( వార్త మిర్రర్) : సంస్థాన్ నారాయణపురం మండలంలో ఈ రోజు 21 నుండి24 వరకు జరిగే గ్రామసభల ద్వారా స్వీకరించే దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి పేద ప్రజలకు, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల సెక్రెటరీ దుబ్బాక భాస్కర్,సహాయ సెక్రటరీలు చిలువేరు అంజయ్య, పుట్ట శంకరయ్య, వీరమల యాదయ్య,యువజన సంఘం నాయకుడు కొండూరు వెంకటేష్, నారాయణపురం శాఖ సహాయ సెక్రటరీ పల్లె మల్లారెడ్డి,గడ్డం యాదగిరి, చిలువేరు పెంటయ్య, చింతకింది ముత్యాలు,ఎమ్మార్పీఎస్ నాయకుడు వలిగొండ యాదయ్య పాల్గొన్నారు.

# నటరాజ్‌కు సుభాష్ చంద్రబోస్ జాతీయ ఐకాన్ అవార్డు




వార్త మిర్రర్ రాయికల్(తిరుమల శంకర్) జనవరి 20 : అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారి అయిదవ వార్షిక మహోత్సవ సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మం దలం అల్లీపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ బోదనపు నటరాజ్ కు సుభాష్ చంద్రబోస్ జాతీయ ఐకాన్ అవార్డును మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఇరవైనాలుగు సంవత్సరాలుగా సామాజిక, ఉద్యమ, జానపదగేయ కళాకారుడిగా రాణిస్తున్న బోదనపు నటరాజ్ కు ఈ అవార్డును అందించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సరో జనమ్మ తెలిపారు. అవార్డు అందుకున్న నటరాజ్ ని పలువురు కళాకారులు, కళాభిమానులు అభినందించారు.




### భూపతిపూర్ వాసికి ఐకాన్ అవార్డు

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన ఊరే నర్సయ్య స్వామి వివేకానంద జాతీయ ఐకాన్ అవార్డుకి ఎంపికయ్యారు.వీరు చేసిన వెదురు కళాకృతులు, పర్యావరణ హితమైన వినాయకుని తయారీకి గాను అభిలాష హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా స్వామి వివేకానంద జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్నారు.నర్సయ్య మాట్లాడుతూ మీరు మాలాంటి వారిని గుర్తించి సన్మానించటం సంతోషం గాను,మరిన్ని ఆవిష్కరణలు మరింత ఉత్సాహంతో చేయటానికి దోహపడుతుందని అన్నారు.




## తెలంగాణ గళం పత్రిక క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎస్సై జగన్

సంస్థాన్ నారాయణపురం,జనవరి20:(వార్తమిర్రర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ గళం దినపత్రిక మునుగోడు ఇంచార్జ్ రిపోర్టర్ సింగం కృష్ణ ఆధ్వర్యంలో పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ నారాయణపురం ఎస్సై జగన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిపోర్టర్ సింగం కృష్ణ ప్రతి సమస్యను వెలికి తీసి నిజాన్ని నిర్భయంగా రాస్తున్న రిపోర్టర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్త వేదిక సూర్య విలేకరి బుగ్గ రాములు,తెలంగాణ కేసరి విలేకరి కృష్ణ కుమార్,క్యూ న్యూస్ విలేఖరి గంగాపురం సాయి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రికలు

### నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది: ఎస్సై సుధీర్‌రావు

### ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేవి పత్రికలు: తాహసిల్దార్ ఖయ్యూం



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్)జనవరి 20 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో సోమవారం రోజున రాయికల్ తహసిల్దార్ ఎండి. ఖయ్యూం, ఎస్సై సుధీర్ రావు ఆధ్వర్యంలో జనం సాక్షి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక జనం సాక్షి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఎస్సై సుధీర్ రావు మాట్లాడుతూ...నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది సమాజానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. తాహసిల్దార్ ఖయ్యూం.. మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక జనం సాక్షి ఎవరికి భయపడకుండా నిర్భయంగా వార్తలు రాస్తు జనం సాక్షి పత్రిక ప్రజలకు చేరువ అవుతుందన్నారు. ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రిక రంగంలో నూతన ఒరవడితో అనదికాలంలోనే విశ్వసనియమైన సమాచారాన్ని రాజకీయాలకు అతీతంగా వార్తలలో కానీ, ఎన్నికల సర్వేలలో గల్లి నుండి డిల్లీ వరకు ఎన్నికల ఫలితాలు అచ్చు గుద్దినట్లు పక్కా సమాచారం అందిస్తారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల సమస్యల్ని వెలికితీసే పత్రిక అని, ఎవరి పంతన పాడకుండా నిజాలు నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తారని అన్నారు. పత్రికల్లో జనం సాక్షి పత్రిక ఒకటని తెలిపారు. జనం సాక్షి పత్రిక యాజమాన్యానికి ఇబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నాగిరెడ్డి రఘుపతి రెడ్డి, ఉరుమడ్ల సంజీవ్, ఎద్దండి జితేందర్ రెడ్డి, ఓరుగంటి భీమరాజం, చెట్ పెల్లి మారుతి, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, వాసం లింబాద్రి, లక్ష్మీ నరసయ్య, గెల్లే రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు చేస్తున్నాం: శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

శంకర్‌పల్లి , జనవరి: 20:(వార్త మిర్రర్) : పట్టణ పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు కోసం పక్కాగా ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నట్లు శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ పథకాల అమలులో భాగంగా నేటి నుండి 23వ తేదీ వరకు మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో సభలను నిర్వహించి సమీక్ష సమా వేశాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి పథకానికి అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షలు చేపడుతున్నామని తెలియజేశారు. పారదర్శకంగా పథకాల లబ్ధిదారుల ఎంపిక ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు ఉప్పల వెంకటేష్ ::: ప్రజల సంక్షేమమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం



ఆమనగల్ ప్రతినిధి శివ జనవరి 20 వార్త మిర్రర్: ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేదల పెన్నిధి కల్వకుర్తి నియోజక వర్గం ప్రజల సూర్య కిరణాన్నివి. గుడిసెలు లేని గ్రామాన్ని తీర్చి దిద్దాలి అనీ సంకల్పం నింగిని గంగను నేలకు దింపిన అకార భగీరథుని వీ నేటి సమాజంలో నిస్వార్థ రాజ కీయుడివి ఎంతోమంది అనాధలను మీ సొంత ఖర్చులతో చదివిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు దారి చూపిన పరమశివుడివి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదోడు అడిగినప్పుడల్లా లేదనుకుంటా ఇస్తూ దాన వీర శూర కర్ణవి ప్రజల అభిమానం పొందిన జననాయకుడివీ కల్వకుర్తి నియోజకవర్గం లో ఎవరైనా స్వర్గస్తులయితే శవం శివం తో సమానం అని తమ సొంత ఖర్చుల తో ఆ ఇంటికి 3వేల రూపాయలు తమ వంతుగా సహాయం అందిస్తున్న మనసున్న మారాజు వీ ఒక ఊరికి కావలసిన సదుపాయాలు బడి గుడి విద్య ఉపాధి సేవా కార్యక్రమాలను అడిగితే లేదనుకుంటా తమ సొంత నిధుల నుంచి అందిస్తున్న ఏకైక ని స్వార్థ రాజకీయ నాయకుడివి ఉప్పల ట్రస్టు ద్వారా ఎందరో విద్యార్థులను చదివిస్తూ ఉద్యోగస్తులు గా తీర్చిదిద్దిన ఘనత ఉప్పల వెంకటేష్ చెందుతుంది అందరూ సమానత్వమే అనే సిద్ధాంతం నీది ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సేవ కార్యక్రమాలు అందిస్తున్నారని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత అభిమానులు కల్వకుర్తి నియోజక వర్గం ప్రజలు వెంకటేష్‌ని కొనియాడారు. అదేవిధంగా ఉప్పల వెంకటేష్ మార్కెట్ కమిటీ మాజి చైర్మన్, చుక్కాపూర్ మాజి ఎంపీటీసీ నాలపురం శ్రీనివాస్ రెడ్డీ సహకారంతో అనారోగ్యంతో చనిపోయిన కళ్యాన్ కార్ రఘు, జంగా రెడ్డీ, యేశాల పెంటయ్య కుటుంబాలకు ఉప్పల వెంకటేష్ , నాలపురం శ్రీనివాస్ రెడ్డీ టిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు మాల్లేష్ ద్వార 6000,రూపాయాల చొప్పున ,18000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది పిఏ సిఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ,రైతు అధ్యక్షుడు మల్లా రెడ్డీ, మల్లేష్ ,కరుణాకర్ రెడ్డి,రంగా రెడ్డీ, ఆశోక్ రెడ్డీ, లింగయ్యా, శివుడు , కృష్ణ,బువనేశ్వర్, శ్రీను ,బీష్మా,బాల మాల్లేష్, దశరత్, శ్రీకాంత్, నారాయణ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



### చెరువులు నింపేందుకు కృషి చేయాలని

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి రైతుల వినతి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 20 : జగిత్యాల జిల్లా రాయికల్ మం డలం ఇటిక్యాల గ్రామం లోని చింతల చెరువు, లక్ష్మి సాగర్ చెరువుల్లో నీరు అడుగంటిందని, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటి తో చెరువులు నింపాలని కోరుతూ ఇటిక్యాల గ్రామ రైతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు నారాయణ రెడ్డి, భాస్కర్ తో ఫోన్ లో మాట్లాడారు. ఇటిక్యాల గ్రామ రైతుల సాగు కు ఆధారమైన చింతల చెరువు, లక్ష్మి సాగర్ చెరువుల్లో నీరు అడుగంటడంతో ఇటు వ్యవసాయానికి సాగు నీరు అందకపోవడంతో పాటు, భూగర్భ జలాలు తగ్గిపోయి, నీటి ఎద్దడి తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డి-49, డి-50 తూముల ద్వారా చెరువులు నింపేందుకు నీటిని విడుదల చేయాలని సూచించారు. దీంతోపాటు రెండు చెరువులు నింపే కాలువ మత్తడి తెగిపోవడంతో, నీటిని మళ్లించేందుకు రైతులు తాత్కాలికంగా ఇసుక సంచులు అడ్డుగా వేసి, చెరువులు నింపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మల్యాల మత్తడికి శాశ్వత మరమత్తులు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తమ సమస్య పరిష్కరించేందుకు తక్షణమే స్పందించి, అధికారులతో మాట్లాడి, చెరువులు నింపేందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఇటిక్యాల రైతులు ఏలేటి జలంధర్ రెడ్డి, కొక్కెర చంద్రశేఖర్, అంతడుపుల లక్ష్మణ్, ఏలేటి రాజారెడ్డి, సోమ సాగర్ రెడ్డి, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



## బాలు టీవీ కేబుల్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించిన- క్యామ మల్లేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్ల మెంటు ఇన్చార్జ్ క్యామ మల్లేష్ గారి చేతుల మీదుగా సోమవారం రోజున, వనస్థలి పురంలోని వారి నివాసంలో బాలు టీవీ కేబుల్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరి గింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్ మాట్లాడుతూ, బాలు టీవీ కేబుల్ ఛానల్ ప్రారంభించిన అతి తక్కువ కాలంలో, ప్రజల్లో ఎక్కువ ఆదరణ పొందిందన్నారు. బాలు, బిఆర్ఎస్ పార్టీ నారాయణపురం మండల అధ్యక్షులు నర్రి నరసింహ, కుర్మతి రమేష్, సింగపంగా నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పౌరుడికి రాజ్యాంగం అత్యంత పవిత్రమైనది

### సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్)జనవరి 20 : భారతీయ జనతా పార్టీ "సంవిధాన్ గౌరవ అభియాన్" కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కార్యశాల కార్య క్రమంలో సోమవారం రోజున ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ... భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015 న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నాం. దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగం అత్యంత పవిత్రమైనది. సర్వోన్నతమైనది. గతంలో భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం పై పార్లమెంట్ ఉభయ సభలో సమగ్ర చర్చ జరిగింది. ప్రధాని మోడీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న గౌరవనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం అభివృద్ధితో పాటు పేదలు అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక చరితార్నిక కార్యక్రమాలు నిరంతరం జరుగుతూన్నాయి. రాజ్యాంగ 75 వ వార్షికోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్లో చేసిన ప్రసంగం మనందరికీ స్ఫూర్తిదాయకం ప్రతి కార్యకర్తల విషయాన్ని సామాన్య ప్రజలకు చేరువేయాలి అనే ఉద్దేశంతో బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు జనవరి 11 నుండి 25 వరకు "సంవిధాన్ గౌరవ అభియాన్" అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించి ప్రతి భారతీయ పౌరుడు కి రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని తెలియజేయాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, రగిల్ల సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి జంబర్తి దివాకర్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం మరియు జిల్లా పదాధికారులు మండల పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.




# టీవీఎస్ ఎలక్ట్రిక్ ఆటో

నూఢిల్లీ, జనవరి 20: ఎలక్ట్రిక్ వాహన పరిధిని మరింత విస్తరించడంలో భాగంగా టీవీఎస్ మోటర్..మరో ఎలక్ట్రిక్ ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. కింగ్ ఈవీ మ్యాక్స్ పేరుతో విడుదల చేసిన ఈ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ త్రి-చక్ర వాహనం ధర రూ.2.95 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. సింగిల్‌చార్జింగ్‌తో 179 కిలోమీటర్లు ప్రయాణించనున్నదని కంపెనీ డైరెక్టర్, సీఈవో కేఎన్ రాధాకృష్ణన్ తెలిపారు. వ్యూహాత్మక ఈవీ వ్యాపారంలో భాగంగా ఈ నయా వాహనాన్ని విడుదల చేసినట్లు, ప్రస్తుతానికి ప్యాసింజర్ వాహనాన్ని విడుదల చేసినట్లు, భవిష్యత్తులో కార్గొ వెర్షన్ కూడా అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంస్థ రూ.125 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా నెలకు 16 వేల యూనిట్ల ఆటోలు అమ్ముడవుతుండగా, భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉన్నదన్నారు.